నేడు నంద్యాలకు నారా లోకేశ్



నంద్యాల (నూనెపల్లె), మే 2: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం నంద్యాలకు రానున్నారు. శుక్రవారం తెల్లవారుజామున నంద్యాల శివారులోని ఓ ఫంక్షన్ హాలులో బస చేయనున్నారు. ఉదయం నుంచి ఫంక్షన్ హాలులో వివిధ సామాజిక వర్గాల నాయకులతో ఆయన సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటల నుంచి రాణి థియేటర్ వెనుకవైపు ఉన్న ప్రాంతంలో టీడీపీ శ్రేణులతో నారా లోకేశ్ సమావేశమై ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి.



- నీతివంతమైన పాలన అందిస్తానని వాగ్దానం
- ప్రతి ఇంటికీ మంత్రి ఉన్నట్లేనని ఊదరగొట్టిన బుగ్గన
- ఆయన చెప్పిందొకటి.. చేసిందొకటి

మాటల మంత్రి

డోన్, మే 2:

ఐదేళ్లుగా మంత్రి బుగ్గన తన మాటలతో బురిడీ కొట్టించారు. అంతులేని వాగ్దానాలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారు. తాను మంత్రిగా ఉండటమంటే.. ప్రతి ఇంట్లో మంత్రి ఉన్నట్లేనని ఊదరగొట్టారు. నీతివంతమైన పాలన అందిస్తానని మాట ఇచ్చాడు. సెంటు స్థలం కూడా కబ్జా కానివ్వనని మాటలతో అదరగొట్టాడు. తీరా చూస్తే.. అదంతా అబద్ధమని తేలిపోయింది. చెప్పేదొకటి.. చేసేదొకటి ఆయనకు అలవాటని తెలిసిపోయింది. ఈ ఐదేళ్ల పాలన చూసిన డోన్ నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా అర్థమైపోయింది. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా డోన్‌లో అడుగు పెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన ప్రజలకు ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. ఆ తర్వాత వాటికి పాతరేశారు. కొందరిపై బంధు ప్రీతి చూపి వారితోనే ఐదేళ్ల పాలన సాగించారు.

నీతివంతంగా పాలిస్తామనే హామీ ఏమైంది?:

మంత్రి బుగ్గన పదే పదే నిజాయితీతో, నీతివంతంగా పాలిస్తానని డోన్ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చాడు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా ప్రజలకు పైసా ఖర్చు లేకుండా సేవలు అందిస్తామని చెప్పారు. ఇదంతా నిజం కాదని త్వరలోనే తేలింది. నియోజకవర్గంలోని ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా ప్రజలకు మామూళ్ల బెడద తప్పలేదు. పోలీస్‌స్టేషన్‌లో, మున్సిపాలిటీ రెవెన్యూ, మండల పరిషత్, హౌసింగ్, వ్యవసాయ శాఖ ఇలా ఏ కార్యాలయానికి వెళ్లినా పైసలు ఇస్తే తప్ప ప్రజలకు పనులు జరగని పరిస్థితి ఏర్పడింది. మంత్రి ఇలాఖాలో ప్రభుత్వ కార్యాలయాలన్నిట్లో చేయి తడపందే ప్రజలకు సేవలు అందని పరిస్థితిని కల్పించారు. అవినీతి పాలనతో ప్రజల జేబులను గుల్ల చేశారనే విమర్శలు వెలువెత్తాయి. అయినా వాటిని మంత్రి ఏ మాత్రం పట్టించుకోలేదనే విమర్శ ప్రజల్లో ఉంది.



బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆర్థిక మంత్రిగా 2019 జూన్ నెలలో అమరావతిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత మొదటిసారి డోన్‌కు వచ్చాక ఆయన మాటలు విని నియోజకవర్గ ప్రజలు మురిసిపోయారు. తాను మంత్రిగా ఉండటమంటే ప్రతి ఇంట్లో మంత్రి ఉన్నట్లేనని బుగ్గన మాటలతో మైమరిపించారు. కానీ మంత్రి చెప్పిన మాటలన్నీ తేలిపోయాయి. ప్రతి ఇంట్లో మంత్రి ఎక్కడా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల పాలనలో ఏరోజూ మంత్రిని కలుసుకొని సమస్యలు చెప్పుకునే వీలు కలగలేదు. నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్‌లకు వెళ్లినా.. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా.. ఎవరూ తమ సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

బంధుగణంతో షాడో మంత్రులు

ప్రతి ఇంట్లో మంత్రి అన్న మాటకు తూట్లు పొడిచి మంత్రి బుగ్గన.. బంధుగణానికి పెద్దపీట వేశారు. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో ఆరుగురు బంధువులను ఎంపిక చేసి షాడో మంత్రులుగా కొందరు బంధువులను షాడో మంత్రులుగా ఏర్పాటుగా చేసుకుని పాలన సాగించారన్న విమర్శలున్నాయి. అంతా వారి ఆధ్వర్యంలోనే పాలన సాగేలా మంత్రి బుగ్గన నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులకు హుకుం జారీ చేశారు. దీంతో సొంత పార్టీ కేడర్ సైతం అసలు మంత్రిని కలిసే అవకాశమే లేకుండా పోయింది. ఆయా మండలాల్లోని షాడో మంత్రులుగా ఉన్న వారినే కలిసి పనులు చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారు. మంత్రి బుగ్గన వద్దకు నేరుగా ఎవరైనా వెళ్లినా.. షాడో మంత్రులనే కలవాలన్న సమాధానం వచ్చేది. ఇలా ఐదేళ్ల పాటు మంత్రి బుగ్గన ఏర్పాటు చేసుకున్న షాడో మంత్రుల ద్వారానే పాలన సాగించారన్నది కఠోర నిజం.



మంత్రివర్యా..! ఈ మాట గుర్తుందా..?

డోన్ పాత బస్టాండు నడిబొడ్డున మంత్రి బుగ్గన ప్రజలకు మరో హామీ ఇచ్చారు. సెంటు స్థలం కూడా మా పాలనలో కబ్జా కానివ్వమని, ఐదేళ్ల తర్వాత వచ్చిన తర్వాత చూసుకున్నా మీ స్థలం భద్రంగా ఉంటుందని మాట ఇచ్చారు. కొందరు మంత్రి బంధువులు, అనుచరులు హైవే పరిసర ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడ్డారన్న విమర్శలున్నాయి. దొరపల్లె, ఉడుములపాడు, వెంకటనాయునిపల్లె, జగదుర్తి, ఉంగరానిగుండ్ల, యు .కొత్తపల్లి, ధర్మవరం తదితర గ్రామాల్లో రైతులను బెదిరించి భూదందాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. పట్టణ సమీపంలోని సాక్షి నివాస్ పక్కన కర్నూలు చెందిన ఓ రియల్ వ్యాపారికి భూమి ఉంది. ఆ భూమిని మంత్రి అనుచరులు కబ్జాకు ప్రయత్నించారు. తారకరామ నగర్‌లోని కళ్యాణి ఎస్టేట్‌లో పార్కు స్థలాన్ని అధికార పార్టీ నేతలు కబ్జా చేసినట్లు ఆరోపణలున్నాయి. జగనన్న కాలనీల్లో రైతుల నుంచి సేకరించిన భూములపై కొందరు అధికార పార్టీ నేతలు గద్దల్లా వాలిపోయారు. రైతులకు ఇచ్చే పరిహారంలో కొందరు నేతలు వాటాలుగా తీసుకుని పరిహారాన్ని పెద్ద ఎత్తున స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. బేతంచెర్ల మండలంలో మంత్రి బంధువులు దేవదాయ భూములను తమ పేర్ల మీదికి మార్పించుకున్నట్లు విమర్శలున్నాయి. పట్టణ సమీపంలోని కోట్లవారిపల్లెలో పేదలకు ఇచ్చిన స్థలాలను కొందరు వైసీపీ నాయకులు కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి భూదందాల ఘటనలు డోన్ నియోజకవర్గంలో ఎన్నో చోటు చేసుకున్నాయి.. సెంటు స్థలం కూడా కబ్జా కాదని మంత్రి బుగ్గన ఇచ్చిన హామీ అభాసుపాలైందన్న టాక్ ప్రజల్లో వినిపిస్తోంది.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- ఎన్నికల పోలీసు పరిశీలకుడు హిమాన్ను శంకర్ త్రివేది



రికార్డులు తనిఖీ చేసి దిశా నిర్దేశం చేస్తున్న ఎన్నికల పోలీసు పరిశీలకుడు, హిమాన్షు శంకర్ త్రివేది

బేతంచెర్ల, మే 2: సార్వత్రిక ఎన్నికలను డోన్‌లో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల పోలీసు పరిశీలకుడు హిమాన్షు శంకర్ త్రివేది బేతంచెర్ల సీఐ ప్రియతమ్‌రెడ్డికి పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం ఉదయం అకస్మాత్తుగా బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఆయన వెంట ఎస్‌ఐ శివశంకర్ నాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

టీడీపీలో చేరిన రవికృష్ణ

పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు



చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ రవికృష్ణ

నంద్యాల (నూనెపల్లె), మే 2: నంద్యాల జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన బలిజ సామాజిక వర్గాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి పట్టించుకోకపోవడంతో కాపు నేతలు తీవ్ర నిరాశకు గురయ్యారు. గత ఎన్నికల్లో బలిజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో బలిజ సంఘం నాయకుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ఐఎంఏ యాక్షన్ కమిటీ ఛైర్మన్ జి. రవికృష్ణ వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గురువారం హైదరాబాదులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగృహంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. డాక్టర్ రవికృష్ణను చంద్రబాబునాయుడు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోలో కాపు సంక్షేమానికి రూపొందించిన పథకాలు చాలా బాగున్నాయన్నారు. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందుల పథకాలను ప్రకటించిన చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు శివశంకర్ యాదవ్, నాయకులు పత్తి ఉదయ్, అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి



శివశంకర్ (ఫైల్)

రుద్రవరం, మే 2: మండలంలోని కోటకొండ గ్రామంలో గురువారం ఉదయం విద్యుదాఘాతంతో శివశంకర్ (34) అనే యువ రైతు మృతి చెందాడు. ఈ ప్రమాదం గురువారం ఉదయం జరిగింది. సుమారు 15 రోజుల క్రితం గాలివానకు నేలకూలిన స్తంభానికి ఉన్న విద్యుత్ వైరును ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శివశంకర్ తండ్రి సాంబశివుడు పదే పదే ఫోను చేసినా ఎత్తకపోయే సరికి అనుమానం వచ్చి పొలం వద్దకు వెళ్లి చూశాడు. విద్యుత్ వైరుపై పడి ప్రాణాలు కోల్పోయిన కొడుకును చూసి సాంబశివుడు రోదించాడు. ఉపాధి కూలీల సహాయంతో విద్యుత్‌వైరు నుంచి శివశంకర్ మృతదేహాన్ని వేరు చేశారు. మృతుడికి భార్య శివలీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

పింఛన్ హింస

- బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ
- మండుటెండల్లో డబ్బు కోసం వృద్ధుల అగచాట్లు
- నెపం టీడీపీపైన నెట్టే యత్నం
- ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇదంతా అని విమర్శలు



నందికొట్కూరులో ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాల వద్ద బారులు తీరిన వృద్ధులు

నంద్యాల, మే 2 (ఆంధ్రజ్యోతి): పింఛను డబ్బుల కోసం ప్రభుత్వం వృద్ధులను వేధిస్తున్నది. ఎర్రటి ఎండలో ముసలివాళ్లు బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారు. ఈ బ్యాంకులో ఇవ్వరు.. ఆ బ్యాంకులో ఇస్తారు... అని వేధిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా సాంకేతిక లోపాలతో లాక్ అయిందని, రెండ్రోజులకు గాని డబ్బులు రావని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో వృద్ధులు ఉసూరుమంటూ వెనుదిరిగి పోతున్నారు. పింఛను పంపిణీలో ఇబ్బందికి కారణం టీడీపీయే అని ప్రచారం చేసుకొని, ఓట్లు పొందాలనే కుయుక్తి తప్ప ఇందులో ఏమీ లేదు. అయితే తమ ఇబ్బందులకు వైసీపీయే కారణమని లబ్ధిదారులకు ఇప్పటికే అర్థమైపోయింది.

పింఛను డబ్బులు బ్యాంకు ఖాతాల్లో వేయడంతో లబ్ధిదారులంతా గురువారం ఉదయం నుంచే బ్యాంకులకు పరుగులు తీశారు. దీంతో బ్యాంకులన్నీ రద్దీగా కనిపించాయి. అయితే తమ బ్యాంకు ఖాతాల బ్రాంచ్ ఏదో తెలియక చాలామంది అయోమయానికి గురయ్యారు. మండుటెండల్లో అక్కడికీ, ఇక్కడికీ తిరగాల్సి వచ్చింది. ఇక కొంతమంది అకౌంట్లు చాలాకాలం నుంచి వాడకపోవడంతో లాక్ అయ్యాయి. దీంతో పింఛను డబ్బులు వారి ఖాతాలో పడినా.. దానిని మళ్లీ పునరుద్ధరించే వరకు డబ్బులు తీసుకోవడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వారు ఉసూరుమన్నారు. అసలు చాలామంది తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకోడానికి బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. అసలే జిల్లా వ్యాప్తంగా దాదాపు 15 రోజుల నుంచి ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. గురువారం ఎండ మరింత ఎక్కువగా ఉంది. దీంతో వృద్ధులు బ్యాంకుల వద్ద ఎండ, వేడిగాలులకు అల్లాడిపోయారు. తమలాంటి వృద్ధులను ఎండలో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేయడం వైసీపీ తగదని పింఛను లబ్ధిదారులు మండిపడుతున్నారు.



రుద్రవరంలోని బ్యాంకుల వద్ద పింఛను కోసం మండే ఎండలో పింఛనుదారులు ఇలా

జిల్లా వ్యాప్తంగా..

వివిధ రకాల పింఛను లబ్ధిదారులు జిల్లా వ్యాప్తంగా దాదాపు 2.18 లక్షల మంది ఉన్నారు. వీరికి సుమారు రూ.62 కోట్లు ఇంటి వద్దకే పంపిణీ జరిగేది. అయితే ఈ ఎన్నికల సందర్భంలో వలంటీర్లు పూర్తిగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఈసీకి ఫిర్యాదు వెళ్లింది. దీంతో ఈసీ పింఛను పంపిణీకి వలంటీర్లను దూరంగా ఉంచాలని గత నెల ఆదేశించింది. వారు లేకపోయినా గత నెల పింఛను పంపిణీ సచివాలయ సిబ్బంది మూడు రోజుల్లో సక్రమంగానే నిర్వహించారు. దీంతో వలంటీర్ల వల్ల జరిగే పెద్ద మేలు ఏమీ లేదని అర్థమైపోయింది. ఇది వైసీపీ ప్రభుత్వాన్ని నైతికంగా దెబ్బతీసింది. ఈ సందర్భంగా టీడీపీకి వ్యతిరేక చేపట్టిన ప్రచారం కూడా అనుకున్నంత కలిసి రాలేదు. దీంతో వృద్ధులను రోడ్ల మీదకు తీసుకువచ్చేందుకు పన్నాగం పన్ని, పింఛను డబ్బులను బ్యాంకు ఖాతాల్లో వేసింది. దీనికి కారణం టీడీపీ అని ప్రచారం చేసుకొని ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవాలని పథకం పన్నింది. అయితే ఇదంతా జగన్ ఆడుతున్న నాటకం అని, ఆయన సైకో మనస్తత్వానికి నిదర్శనం అని లబ్ధిదారులకు అర్థమైంది.

సరైన ప్రచారం కల్పించకపోవడంతో..

పింఛను పంపిణీ గురించి అధికారులు సరైన ప్రచారం చేయలేదు. డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడిపోయిన తర్వాత నిదానంగా ఎప్పుడైనా తీసుకోవచ్చు. అయితే ఈ విషయంపై చాలామంది వృద్ధులకు అవగాహన లేదు. దీంతో బ్యాంకుల వద్దకు వృద్ధులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. బ్యాంకుల్లో కనీసం నిలబడేందుకు కూడా వీలు లేక ఇబ్బందిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకానికి తోడు, అధికారులు వైఫల్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు.

నీళ్లు ఇచ్చే దిక్కులేదు

ఇదేమి ప్రభుత్వం నాయనా. ఎండలో పింఛన్ కోసం వచ్చి ప్రాణాలు పోయేలా ఉన్నాయి. పింఛన్ కోసం కొత్త బస్టాండ్ సమీపంలోని ఏబీఐ బ్యాంకు సేవా కేంద్రం వద్దకు ఉదయం 7 గంటలకు వచ్చాం. మధ్యాహ్నం ఒంటి గంట అవుతున్నా... నా వంతు రాలేదు. సేవా కేంద్రం వద్ద నీళ్లు లేవు.. గొంతు ఎండిపోతోంది.

-రమీజాబీ, నందికొట్కూరు

ఇలా చేయడం తగదు.. నడవలేని వారి పరిస్థితి ఏంటి?



ముసలి వాళ్లను ఇబ్బంది పెట్టడం తగదు. ప్రత్యామ్నాయంగా అధికారులతో ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయాలి. బ్యాంకు వెళ్లాలంటే ఒక రోజంతా సమయం వృథా అవుతోంది. పైగా ఎండలు ఎక్కువగా వున్నాయి. నా పింఛన్ బ్యాంకులో పడింది అన్నారు. ఇంకా తెచ్చుకోలేదు. ఇంటి వద్ద నగదు అందిస్తే మాలాంటి వాళ్లకు ఎంతో ఉపయోగంగా వుంటుంది.

-చిన్న కుళ్లాయి, పింఛన్ లబ్ధిదారుడు

పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టడం తగదు



రాజకీయాల గొడవను పింఛన్‌దారులపై నెటడం తగదు. ఉదయం పింఛన్ కోసం సచివాలయం వద్దకు వెళ్లాను. అక్కడ బ్యాంకులో పడింది అన్నారు. బ్యాంకు వెళితే మీ అకౌంట్ మా దగ్గర లేదు అన్నారు. చివరికి ఓ ప్రైవేటు నెట్ సెంటర్‌ను ఆశ్రయించి, కమీషన్ ఇచ్చి పింఛన్ తీసుకున్నాను.

-నరసమ్మ పింఛన్ లబ్ధిదారు


పింఛన్ కష్టాలు తప్పలేదు



ఎన్నికల కోడ్ పేరుతో ప్రభుత్వం ఇంటి వద్దకు పింఛన్ పంపిణీ చేయకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసింది. దీని వల్ల చాలా కష్టపడాల్సి వచ్చింది. బ్యాంకు వద్దకు వెళ్లి గంటల తరబడి పడిగాపులు కాచాను. ఎండలు మండిపోతోంటే ఇట్లా పింఛన్ డబ్బుల కోసం ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం.

- పీరమ్మ, చాగలమర్రి


ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇవ్వండి



ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇవ్వండి. బ్యాంకు వద్దకు వెళ్లలేం కదా. వయసు మీద పడింది. కాళ్లనొప్పులు న్నాయి. 70 ఏళ్ల వయసులో పింఛను కోసం బ్యాంకులకు వెళ్లి క్యూలో నిలబడడం కష్టమే.

-కాశమ్మ, రుద్రవరం

ఎండలో తట్టుకోలేకపోతున్నాం



మాది మదిగట్ల పేట. పింఛన్ కోసం పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయం వద్ద ఉన్న బ్యాంక్ వద్దకు ఉదయం 8 గంటలకు వచ్చాను. ఆఖరి నెలలో ముసలి వాళ్లను ఎండలో తిప్పుతూ జగన్ ఇలా చేశాడు. పింఛన్ కోసం వస్తే ప్రాణాలు పోయేలా ఉన్నాయి. గత నెల సచివాలయం వద్ద పింఛన్ ఇచ్చినట్లుగానే ఈ నెల కూడా ఉద్యోగులతో ఇప్పించి ఉండొచ్చుకదా..! మా ప్రాణాలతో ఎందుకు చెలగాటమాడుతున్నారు?

-జహరూన్ బీ, నందికొట్కూరు

వాయిస్ ఓకే.. ఓటు ఏదీ..?


నందికొట్కూరు, మే 2: చాలా మంది నాయకులకు వాయిస్ ఉంది కాని ఓట్లు లేవు. సభలు, సమావేశాలల్లో పాల్గొనే నాయకులు కొంత మంది వినసొంపుగా మాట్లాడుతుంటారు. కానీ వీరికంటూ ఓటు బ్యాంకు ఉండదు. పట్టుమని పది ఓట్లు కూడా వీరు వేయించ లేరు. ఉత్త మాటలతో కొంత మంది నేతలు ఎన్నికల్లో లబ్ధి పొందుతుంటారని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇలాంటి వారి మాటలను నమ్ముకుంటే ఏ పార్టీ వారైనా గట్టెక్కేది కష్టమని అంటున్నారు.

● కోవర్టులున్నారు...జాగ్రత్త:

ప్రస్తుత అన్ని పార్టీల్లో కోవర్టులు ఉన్నారు. వీరితో పార్టీని ముందుకు నడిపించే వారు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇక్కడి మాటలు, అక్కడికి, అక్కడి మాటలు ఇక్కడికి కోవర్టులు చెబుతుంటారు. ఇద్దరి దగ్గర పైసలు లాగుతుంటారు. ఎన్నికలు వచ్చాయంటే కోవర్టులు వాలిపోతారు. దీనిపై పార్టీని నడిపించే వారు గుర్తించ లేకపోతున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పార్టీ జెండాలను పట్టుకున్న వారి కంటే కోవర్టులు ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు.

● మాటలు చెప్పే వారికే ప్రాధాన్యత:

పార్టీలో కమ్మని మాటలు చెప్పే వారికే నాయకులు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. వారి వల్ల పార్టీకి ఒరిగేది ఏమి ఉండదు. మాటకారులు నాయకులు నాలుగు మాటలు చెప్పి కాసులు తీసుకుని లబ్ధి పొందుతున్నారు. ఇవి అన్ని పార్టీల్లోను జరుగుతున్నాయి. పార్టీ కోసం నిరంతరాయంగా కష్టపడి పని చేసే వారికి ప్రయోజనం లేకపోగా కమ్మని మాటలు చెప్పిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయా పార్టీల్లో నిస్వార్థంగా పని చేస్తున్న కొందరు నాయకులు అంటున్నారు.



అట్టముక్కలతో సైకిల్ బొమ్మ



సైకిల్‌ను తయారు చేసిన షబ్బీర్ హుసేన్

వెలుగోడు పట్టణంలోని ఆసర్‌వీధికి చెందిన షబ్బీర్ హుసేన్ అనే ఓ యువకుడు టీడీపీకి వీరాభిమాని. దీంతో అట్టముక్కలు, పేపర్లతో ఓ సైకిల్‌ను తయారు చేశాడు. దానిపై ఓ వైపు టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పేరు, మరో వైపు జై తెలుగు దేశమంటూ నినాదాలు రాసి ఎన్నికల ప్రచారంలో ఉపయోగిస్తున్నాడు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్నాడు. -వెలుగోడు



ప్యాపిలి మండలం బూరుగుల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల, కేఈ



మహనందిలో ప్రచార రథంపై మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తున్న నందికొట్కూరు టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య



ఉయ్యాలవాడ మండలం అల్లూరులో మాట్లాడుతున్న నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శబరి, పక్కన భూమా అఖిలప్రియ



నంద్యాలలోని 5వ వార్డులో మాట్లాడుతున్న టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్



సంజమాల మండలం అక్కంపల్లెలో బీసీ జనార్దన్‌రెడ్డికి గజమాలతో స్వాగతం

కాటసాని-చల్లా కోటలకు బీటలు..!






- ● 40 ఏళ్ల హవాకు చెక్ పెట్టిన బీసీ జనార్దన్‌రెడ్డి
- ● ఆయా గ్రామాల్లో ఓటర్ల చైతన్యం
- ● అవుకు మండలంలో పట్టు బిగించిన టీడీపీ

అవుకు, మే 2: అవుకు మండలంలో ఈ ఎన్నికల్లో కాటసాని, చల్లా కోటలకు బీటలు వారుతున్నాయి. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 50,452 మంది జనాభా ఉండగా ఓటర్లు 42,679 మంది ఉన్నారు. నాలుగు దశాబ్దాలుగా కాటసాని కుటుంబీకులకు పట్టున్న గుండ్లశింగవరం, నిచ్చెనమెట్ల, కోనాపురం, రామవరం, లింగంబోడు, గోకులదిన్నె, అన్నవరం గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో 4,669 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే దివంగత చల్లా రామకృష్ణారెడ్డికి పట్టున్న కొండమీద పల్లెలకు ఉప్పలపాడు, జూనుంతల, పిక్కిళ్లపల్లె తండా, మారెమడుగుల, కొండమనాయినిపల్లె గ్రామాల్లో 4663 మంది ఓటర్లు ఉన్నారు. బనగానపల్లె అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పావులు కదిపారు. గతంలో కాటసాని రామిరెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించిన కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, కాటసాని రామిరెడ్డి సోదరుడు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి వైసీపీని వీడి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. అవకు పట్టణంలో కాటసాని రామిరెడ్డి ముఖ్య అనుచరుడు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన మద్దిలేటిగౌడ్ ఇటీవలే వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరి చేరికలతో 40 సంవత్సలుగా కాటసానికి పట్టు ఉన్న గ్రామాల్లో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి నెలకొంది. అలాగే చల్లా కుటుంబం నుంచి చల్లా రామకృష్ణారెడ్డి సోదరుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి ఆయన బావమరిది మెట్ల రామిరెడ్డి వైసీపీని వీడి బీసీ జనార్దన్‌రెడ్డితో కలసి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. కాటసాని, చల్లాకు పట్టున్న గ్రామాల్లో ఇతర పార్టీల నాయకులు గతంలో ప్రచారానికి వెళ్లే సాహసం చేసేవారు కాదు. ఇతరులు పోటీ చేసే అభ్యర్థుల తరపున ఏజెంట్లు కూడా కూర్చున్న దాఖలాలు లేవు. ఓటింగ్ కాటసాని, చల్లాకు ఏకపక్షంగా జరిగేది. బీసీ జనార్దన్‌రెడ్డి చక్రం తిప్పడంతో ఈ ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డికి పట్టున్న గ్రామాల్లో కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి ముమ్మరంగా బీసీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే చల్లా కుటుంబీకులకు పట్టున్న గ్రామాల్లో సోదరుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మెట్ల రామిరెడ్డి, టీడీపీకి మద్దతుగా ప్రచారం చేశారు. దీనికి తోడు బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపును సవాల్‌గా తీసుకున్న టీడీపీ సీనియర్ నాయకుడు ఐవీ పక్కీరారెడ్డి అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లోని ముఖ్య నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరి కీలక పాత్ర వహిస్తున్నారు. మండలంలోని ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరుతుండడంతో వైసీపీలో అలజడి నెలకొంది. కాటసాని, చల్లాకు పట్టున్న గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ తరుపున ఏజెంట్లను కూర్చొబెట్టే విధంగా బీసీ కార్యాచరణ చేశారు. దశాబ్దాలుగా ప్రచారానికి, ఓటు హక్కుకు నోచుకోని గ్రామాల్లో ఈ ఎన్నికల్లో ఓటర్లలో చైతన్యం నింపే విధంగా బీసీ ప్రణాళికలు రూపొంది అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. గతంలో ఏకపక్షంగా ఓటింగ్ జరిగే గ్రామాల్లో బీసీ చొరవతో ఈ ఎన్నికల్లో ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం రావడంతో ఓటర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కీలకమైన అవుకు మేజర్ పంచాయతీలో 10,594 మంది ఓటర్లు, రామాపురంలో 4,865 మంది ఓటర్లు ఉన్నారు. ఈ రెండు పంచాయతీల్లో ఇప్పటికే టీడీపీ గట్టి పట్టు సాధించింది. బీసీ జనార్దన్‌రెడ్డి మండలంలో మెజార్టీకి బీసీ యత్నాలు ప్రారంభించారు.



లక్ష్యం నీరుగారింది..!



హరినగరం మంచినీటి పథకం

రుద్రవరం, మే 2: రుద్రవరం మండలం పరిధిలోని హరినగరం మంచినీటి పథకానికి తుండ్లవాగు రిజర్వాయరు నుంచి అనుసంధానం చేశారు. ఈ పథకాన్ని 2009 జనవరి 20న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే గంగుల ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. రూ.8.10 కోట్లతో ఫేజ్1 కింద ఒకటి, ఫేజ్-2,3 కింద మరొకటి రెండు మంచినీటి పథకాలు నిర్మించారు. ఈ పథకాల ద్వారా 41 గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉండగా ప్రస్తుతం 12 గ్రామాలకు అరకొరగా నీరందుతోంది. పుష్కలంగా నీరందుతుందని ప్రజలు ఆశతో ఎదురుచూశారు. వారి ఆశ నిరాశే అయింది. మంచినీటి పథకానికి ఐదేళ్లలో పైసా విదల్చకుండా మమ అనిపించిన ఘనత ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డికే దక్కింది. వైఎస్ తనయుడు అయిన ప్రస్తుత సీఎం ఆ మంచినీటి పథకానికి తూట్లు పొడిచారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నీటిని సరఫరా చేయరా



హరినగరం మంచినీటి పథకం నుంచి రుద్రవరానికి పైపులైను అనుసంధానం చేశారు. రుద్రవరంలో సంప్, పంపింగ్ రూము నిర్మించారు. అవి శిథిలమాయ్యాయి. రక్షిత మంచినీరు అందడంలేదు. కోట్లాది రూపాయలు నిజధులు వృథా అయ్యాయి.

\- కొమ్మలపాటి రాజారావు, రుద్రవరం

రక్షిత మంచినీరు అందించడంలో నిర్లక్ష్యమా?



హరినగరం మంచినీటి పథకానికి రుద్రవరానికి అనుసంధానం చేస్తూ పైపులైను ఏర్పాటు చేశారు. ప్రజలకు రక్షిత మంచినీరు అందించడంలో నిర్లక్ష్యం ఎందుకు? నీరు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికే తొమ్మిదేళ్లు ఎదురు చూశాం. ఇక ఎన్నేళ్లు ఎదురు చూడాలి.

\- శ్రీనివాసులు, రుద్రవరం



వృథాగా పోతున్న మంచినీరు

అక్రమాలపై సీ విజిల్ మోగించండి

వంద నిమిషాల్లోనే సమస్యకు పరిష్కారం

కొలిమిగుండ్ల రూరల్, మే 2:

ఎన్నికలను క్రమంగా, సజావుగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం తీసుకవచ్చిన సీ విజిల్ యాప్‌ను బాధ్యత కలిగిన పౌరులందరూ ఉపయోగించవచ్చు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం చెబుతోంది. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా అధికార పార్టీలు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అక్రమాలపై ఫిర్యాదు చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మేధావులు సూచిస్తున్నారు.



ఎలా ఉపయోగించాలి..

పౌరులు ఎక్కడైనా తమ కళ్ల ముందు ఎన్నికల ప్రక్రియలో అక్రమం జరుగుతోందని భావిస్తే ఆ దృశ్యాన్ని తమ చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారా ఫొటో లేదా రెండి నిమిషాల నిడివి ఉండేలా వీడియోను చిత్రీకరించాలి. (ఓటర్లను బెదిరించడం, డబ్బు, మద్యం, వస్తువుల పంపిణీ, అనుమతి లేకుండా పోస్టర్లు వేయడం, రాజకీయ నాయకులు వ్యక్తిగత దూషణలు, రాత్రి 10గంటలు దాటినా ప్రచారం చేయడం లాంటివి) దాన్ని మీ ఫోన్‌లో ఉన్న సీ విజిల్ యాప్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలి. అక్రమం గురించి రెండు వాఖ్యలు కూడా రాసే అవకాశం ఉంటుంది. అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచుకోవాలి. ఇది వెంటనే జిల్లా కేంద్రంలోని ఎన్నికల క్రంటోల్ రూమ్‌కు చేరుతుంది. సంఘటన ఎక్కడ జరిగింది అన్నది వారికి ముందే తెలుస్తుంది కాబట్టి ఆ ప్రాంతంలోని ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు సమాచారం వెళ్తుంది. వెంటనే వారు అక్కడికి చేరుకొని ఘటనపై కేసు నమోదు చేస్తారు. ఈ మొత్తం వివరాలను ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం నేషనల్ గ్రీవెన్స్ పోర్టల్‌కు నివేదిస్తారు. వంద నిమిషాల్లో అధికారులు తీసుకున్న చర్యలను వివరిస్తూ అప్‌లోడ్ చేసిన వ్యక్తి ఫోన్‌కు సందేశం పంపిస్తారు. పౌరుడి వివరాలను సైతం ఎన్నికల కమీషన్ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. ఇంత మంచి అవకాశాన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకొని ఎన్నికల అక్రమాలను అరికట్టాలని రాజకీయ విశ్లేషకులు మేధావులు సూచిస్తున్నారు.

ఐదేళ్ల పాలనలో అసంపూర్తి పనులే



కోటకొండ సమీపంలో తెలుగుగంగ ప్రధాన కాల్వ గట్టుపై పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్ (ఫైల్)

రుద్రవరం, మే 2 : తెలుగుగంగ ప్రధాన కాల్వ గట్టు ఇన్‌స్పెక్షన్ ట్రాక్ (తనిఖీ చేసే రహదారి) పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రుద్రవరం మండలం కోటకొండ సమీపంలో తెలుగుగంగ ప్రధాన కాల్వ గట్టు వెంట చేపట్టిన పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. చేపట్టారు. అలాగే గట్టు బాండు స్ట్రెన్త్ పనులు కూడా నిలిచిపోయాయి. ఈ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో అధికారులకు తెలియాలి. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వద్ద నుంచి 0 కి.మీ నుంచి 40 కి.మీ వరకు గట్టు బలోపేతం, ఇన్‌స్పెక్షన్ ట్రాక్ పనులు చేయాల్సి ఉంది. 0 నుంచి 18 కి.మీ. సిమెంటు లైనింగ్ పనులు అక్కడక్కడా సిమెంటు లైనింగ్ పనులు చేయడానికి సుమారు రూ.239 కోట్లతో టెండర్లు పిలిచారు. గట్టు వెంట బాండు స్ట్రెన్త్ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఇన్‌స్పెక్షన్ ట్రాక్ కూడా నిలిచిపోయింది. కాగా తెలుగగంగ ప్రధాన కాల్వ గట్టు ఇన్‌స్పెక్షన్ ట్రాక్ బాండు బలోపేతం పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డీఈ రవీంద్ర తెలిపారు.



ప్రధాన కాల్వ గట్టునే మట్టి తవ్విన దృశ్యం

నేతకో సొంత సర్వే!

- ● వ్యక్తిగతంగా సర్వే చేయించుకుంటున్న అభ్యర్థులు
- ● పార్టీలు చేయిస్తున్నా...సెకండ్ ఓపీనియన్ కోసం..
- ● నివేదికల ఆధారంగా అభ్యర్థుల వ్యూహాలు
- ● బెట్టింగ్‌ల కోసం కొన్ని సంస్థల సర్వేలు!



నందికొట్కూరు, మే 2: 'నియోజకవర్గంలో నా పరిస్థితేంటి? ఏ వర్గం ప్రజల్లోనైనా నా పట్ల వ్యతిరేకత ఉందా? ఎవరైనా నాకు వ్యతిరేకంగా పని చేస్తున్నారా? ఎవరెవరిని బుజ్జగించాలి? నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేసే వ్యక్తులెవరు? ప్రచారాన్ని ఏ విధంగా నిర్వహించాలి?' అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులంతా ఇప్పుడు ఈ అంశాలను తెలుసుకునే పనిలో పడ్డారు. ఇందు కోసం సొంతంగా సర్వే చేయించుకుంటున్నారు. అధిష్టానాలు ఆయా పార్టీల తరపున సర్వేలు చేయిస్తున్నా.. అభ్యర్థులు కేవలం వాటిపైనే ఆధారపడటం లేదు. పార్టీ అధిష్టానాలు చేయించే సర్వేలు గెలుపోటములు, మరికొన్ని అంశాలకే పరిమితమవుతున్నాయి. దీంతో అన్ని అంశాలను తెలుసుకునేందుకు వ్యక్తిగతంగా సర్వే చేయించుకుంటూ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. సర్వే సంస్థలిచ్చే ఇన్‌పుట్స్ ఆధారంగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. కచ్చితంగా గెలవాలనుకునే నేతలంతా ఇలా సెకండ్ ఒపీనియన్ కోసం సర్వే సంస్థలను ఆశ్రయిస్తున్నట్లు ఏజెన్సీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థులు ఇలా సొంతంగా సర్వే చేయించుకునేందుకు పొరుగు రాష్ట్రంలోని ఓ ప్రధాన సర్వే సంస్థను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

● సర్వేలనే నమ్ముకుంటున్న పార్టీలు

వాస్తవానికి రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ ప్రజానాడిని పట్టేందుకు సర్వేలనే నమ్ముకుంటున్నాయి. క్షేత్రస్థాయిలో బలాలు, బలహీనతలేంటో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీ అయితే ఇంటెలిజెన్సీ వర్గాలతో పాటు పలు సంస్థలతో ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటోంది. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా తమ వ్యూహకర్తలపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. వారు ఇచ్చిన సర్వేల ఆధారంగానే హైకమాండ్ అభ్యర్థులను ఎంపిక చేసింది. గతంలో ఎప్పుడూ రాజకీయ పార్టీలు ఇంతలా సర్వేలపై ఆధారపడలేదు. పోటీ చేయాలనుకున్న కొందరు నేతలు మాత్రమే సర్వే చేయించుకునేవారు. ఎన్నికల్లో పోటీ అంటే కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని కావడంతో ముందుగా ఐదారు లక్షల రూపాయలతో సర్వే చేయించుకుని, తనకు గెలుపు అవకాశాలున్నాయంటేనే బరిలోకి దిగేవారు. కానీ, ఈసారి పార్టీలే సర్వేలు చేయిస్తున్నాయి.

● అంతుచిక్కని ప్రజానాడి

ఈసారి సర్వేల్లో కూడా పూర్తి కచ్చితత్వంతో కూడిన అభిప్రాయాలు వెల్లడి కావడంలేదని ఆయా సంస్థలే చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజానాడిని పట్టుకోలేకపోతున్నామని ఓ సర్వే సంస్థ ప్రతి నిధి వెల్లడించాడు. ఓటర్లు మనసులో ఒక నిర్ణయంతో ఉండి...పైకి మాత్రం మరోలా చెబుతున్నారని అంటున్నారు. అంతేకాకుండా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా బయటపెడితే తమ ఐడెంటిటీ ఎక్కడ బయటపడుతుందో, దాని వల్ల మున్ముందు ఏ సమస్య వస్తుందోనన్న భయంతో కూడా సరైన సమాచారం ఇవ్వడం లేదంటున్నారు. ఓటర్లు చెప్పేదానికి, ఓటు వేసేవాడికి మధ్య కనీసం 2.5శాతం తేడా ఉండే అవాశాలున్నాయని సర్వే సంస్థలు చెబుతున్నాయి.

● బెట్టింగ్‌ల కోసం సర్వేలు

ఏపీ ఎన్నికలపై బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రెండోసారి వైసీపీ అధికారంలోకి వస్తుందా? లేక టీడీపీ అధికారంలోకి వస్తుందా? అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దీనిపై ఇప్పటికే పందెంరాయుళ్లు రంగంలోకి దిగి గెలిచే పార్టీ ఏదో తెలుసుకునేందుకు సర్వే సంస్థల యజమానులను కలుస్తున్నట్లు సమాచారం. ఏజెన్సీలిచ్చే నివేదికను బట్టి కోట్ల రూపాయల బెట్టింగ్‌లు జరగబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తెలంగాణకు చెందిన కొందరు బెట్టింగ్ రాయుళ్లు కూడా సర్వే సంస్థలను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

ఓటరు కాయిస్

● జగన్ ఏం చేశారు..?



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఏమి చేశారు? ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ అని వాగ్దానం చేశారు. అది ఇప్పటి వరకు అమలు కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఎన్నికల ముందు డీఎస్సీ ప్రకటించారు. ఎన్నికల కోడ్ రావడంతో అది కాస్త మరుగున పడింది. మళ్లీ తనను గెలిపిస్తే డీఎస్సీ విడుదల చేస్తానని ఊసరవెల్లి మాటలు చెబుతున్నారు. ఇలాంటి వారిని నమ్మితే నిరుద్యోగులు మరో ఐదేళ్లు ఉద్యోగాలు లేక ఇంట్లో కూర్చోవాల్సిందే.

-షేక్ యూనుస్‌బాషా, కొత్తపేట, కర్నూలు

● పరిశ్రమలు ఎక్కడ వచ్చాయి



పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఎక్కడ నెరవేరింది? జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక హబ్, ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్కు, ఆదోని జిన్నింగ్ మిల్లు, పత్తికొండ జ్యూస్ సాప్ ఫ్యాక్టరీ, ఐటీ టీపీఓ కంపెనీలను ఏర్పాటు చేయడంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జిల్లా నుంచి ప్రతి సంవత్సరం ఉద్యోగ, ఉపాధి లేక ఆరు లక్షల మంది వలస వెళ్తున్నారు. ఇందులో నిరుద్యోగులు ఇతరులు ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానంగా నిరుద్యోగులు, యువతకు ఎలాంటి మేలు చేయలేదు. కేవలం సచివాలయం, వలంటీర్ల ద్వారానే తన ప్రభుత్వాన్ని నడిపించుకున్నాడు.

- సాబోలు కరుణాకర్‌రావు..లక్ష్మీనగర్, కర్నూలు

● గతంలో ఇంతలా ధరలు లేవు



ఈ ప్రభుత్వం పథకాలు ఇస్తున్నామంటోంది. అయితే పెంచిన చార్జీలు, ధరలతో సామాన్యుల నడ్డి విరుగుతోంది. నిత్యావసరాల ధరలు గతంలో ఇంతలా లేవు. పప్పు దినుసులు, నూనెలు, బేడలు, విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు మండుతున్నాయి. అసలే కరువు పరిస్థితులతో కూలీ బతుకుల పరిస్థితి దారుణంగా ఉంది. గతంలో ఇంతేసి ధరలు లేవు. కరెంటు చార్జీలు కూడా తక్కువగా ఉండేవి.

- రాజేశ్వరి, గృహిణి, ముడుమలగుర్తి

విధిలేక నడుపుతున్నాం



ఆటో కార్మికుల పరిస్థితి దారుణంగా ఉంది. డీజిల్ రేటు సెంచరీ దాటింది. టీడీపీ హయాంలో రూ.60 మాత్రమే ధర నడిచింది. ఇప్పుడు పక్కన కర్ణాటక రాష్ట్రంలో డీజిల్ ధర ఏపీ కన్నా తక్కువే. ఆటో డ్రైవర్ల రోజువారి సంపాదనలో డీజిల్‌కే అధిక భాగం కేటాయించాల్సిన పరిస్థితి వస్తోంది.

- హనుమంతు,
ఆటో డ్రైవర్, వర్కూరు, కోడుమూరు రూరల్

చెల్లని ఓట్లకు కాలం చెల్లింది..



ఆదోని, మే 2: ఈవీఎంల వినియోగంతో చెల్లని ఓట్లంటూ ఉండవు. ఎన్నికల్లో ఈ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని దేశంలో తొలిసారిగా 1982, మే 19న వినియోగించారు. కేరళలోని పారూర్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారు. గతంలో ఎన్నికలప్పుడు బ్యాలెట్ పేపరులో అభ్యర్థుల గుర్తులపై స్వస్తిక్ ముద్రతో ఓటు వేసేవారు. ఆ సమయంలో ఓటర్లు తెలియక చేసే పొరపాట్ల వల్ల వారు వేసిన ఓట్లు కొంత మందివి చెల్లకుండా పోయేవి. ఓటు గుర్తుపై ముద్ర సరిగ్గా పడకపోవడం, అభ్యర్థి గుర్తుకు కేటాయించిన పరిధి గడి దాటి పడటం, లెక్కింపు సమయంలో అధికారులు నిశితంగా పరిశీలించి.. ఆ ఓటు ఎవరికి ఇవ్వాలనేది నిర్ణయించే వారు. కొన్నిసార్లు ఏ అభ్యర్థికి ముద్ర దగ్గరగా ఉందనే విషయాన్ని స్కేలు పెట్టి కొలిచి నిర్ణయించే వారు. మరి కొందరు టు వేయకుండానే బ్యాలెట్ పత్రాన్ని మడిచి బాక్స్‌లో వేసే వారు. ఇలా పొరపాట్లు జరిగిన వాటిని అధికారులు చెల్లని ఓట్లుగా గతంలో పరిగణించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈవీఎంలు వాడకంలోకి వచ్చాక చెల్లని ఓట్లనే ప్రశ్నేలేకుండా పోతోంది. ప్రస్తుతం మీటను నొక్కాలి. ఒకవేళ పోటీ చేస్తున్న ఏ అభ్యర్థి నచ్చకపోతే నోటా నొక్కవచ్చు.

పోలింగ్ ఆలస్యమైతే...



కర్నూలు(కలెక్టరేట్), మే 2: ఏ కారణాలతోనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యమైతే సమయం పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంత రాత్రి అయినా సరే వారంతా ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రంలో కానీ కేంద్రానికి వంద మీటర్ల పరిధిలో అభ్యర్థితోపాటు మరే వ్యక్తి కూడా ఫలానా గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయకూడదు. గ్రామాలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏదైనా కారణాలతో ఓటింగ్ బహిష్కరిస్తే రీ పోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి అభ్యర్థి గన్‌మెన్‌కి అనుమతి లేదు. ఒకవేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే.. ఎన్నికల నిబంధనల మేరకు తన వద్ద ఉన్న ఆయుధాన్ని పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తీసుకోవాలి.

పెద్ద నోటు.. ఈసారి లోటు..



కర్నూలు(న్యూసిటీ) మే 2: ఎన్నికలు వచ్చాకంటే నగదు, మద్యానిదే కీలకపాత్ర. నోటిఫికేషన్ మొదలు పోలింగ్ కేంద్రానికి వెళ్లే వరకు ఈ రెండే ప్రభావం చూపుతాయి. ఓటర్లను దారిలోకి తెచ్చుకోవాలన్నా, ఫిరాయింపులు అడ్డుకోవాలన్నా వీటి అవసరం ఎంతో ఉంది. జేబులో చేయి పెట్టి నోటు తీస్తే ఆ కట్టంతా ఇవ్వాలని అడిగే రోజులు ఇవి. అభ్యర్థుల అదృష్టమో, ఓటరు దురదృష్టమో తెలియదు కానీ.. ఈసారి ఎన్నికల్లో పెద్ద నోట్లు కనిపించకుండా పోయాయి. 2014 ఎన్నికల్లో పెద్ద నోటు(వెయ్యి నోటు) రాజ్యమేలింది. ఆ తరువాత నోట్ల రద్దుతో ఆ నోటు కనిపించలేదు. 2019 ఎన్నికల నాటికి రూ.2000 నోటు వచ్చింది. ఇప్పుడు అదీ కనిపించలేదు. జేబులో చేయి పెడితే రూ.500 నోటు లేదా రూ.200 నోటు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటో రెండో అలాంటి నోట్లు ఇచ్చినా ఓటరు సంతృప్తి పడే రోజులు పోయాయని అభ్యర్థులు చెబుతున్నారు.

బొగ్గుల దస్తగిరికి గన్‌మెన్ కేటాయింపు

కర్నూలు(రూరల్), మే 2: టీడీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి ప్రభుత్వం గన్‌మెన్లను కేటాయించింది. ఆయన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న తరుణంలో ఎస్పీ కృష్ణకాంత్ వన్ ప్లస్ వన్ చొప్పున ఏర్పాటు చేయించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం గన్‌మెన్ వెంకట్ వీధుల్లో చేరారు. అనంతరం దస్తగిరి వెంట అంగరక్షకుడిగా ప్రచారానికి వెళ్లారు. కోడుమూరు నియోజికవర్గంలో కొన్ని సమస్యాత్మకమైన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని దస్తగిరికి ప్రభుత్వం ఇద్దరేసి చొప్పున గన్‌మెన్లను కేటాయించింది. ఆయనతో పాటు కర్నూలు పార్లమెంట్ టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి కురువ నాగరాజుకు కూడా ఇద్దరు గన్‌మెన్లను ఏర్పాటు చేశారు.

సోషల్ వార్

●ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న ప్రతిపక్షాలు ● స్వీయ రక్షణలో అధికార పార్టీ నాయకులు

ఆదోని, మే 2:

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ పార్టీల నాయకులు సోషల్ మీడియాపై దృష్టి సారించారు. ఓ వైపు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రజల్లో ఉంటూనే ప్రత్యర్థుల ఆటకట్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. తాము చేసిన పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, తమను విమర్శించే వారి నుంచి స్వీయ రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. వైసీపీ, కాంగ్రెస్, బీజేపీలు తమ తమ పరిధిలో ప్రత్యేకంగా సోషల్ మీడియా కార్యకర్తలను నియమించుకుంటూ వార్‌కు సిద్ధం చేస్తున్నారు. కౌంటర్లకు ప్రతి కౌంటర్లు ఇచ్చేలా సోషల్ మీడియా టీమ్‌కు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రత్యర్థుల ఆటలు సాగకుండా, కట్టడి చేయడంతోపాటు, ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మల్చుకునే పద్ధతులను అవలంబిస్తున్నారు.

● ప్రత్యర్థులకు చెక్ పెట్టే యోచన..

వైసీపీ నాయకులు తాము చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుండగా, వివిధ సంక్షేమ పథకాల్లోని లోసుగుల ఆధారంగా ప్రజలను అధికార పార్టీకి దూరం చేసేందుకు ప్రతిపక్షాలు కార్యాచరణ చేపడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, కాంగ్రెస్, బీజేపీలు సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నాయి. ఐదేళ్ల కాలంలో వైసీపీ అధిష్ఠానం ఇచ్చిన హామీలు, నెరవేరని వాగ్దానాలపై ప్రజలకు వివరిస్తూ పార్టీకి వ్యతిరేకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష నేతల పరపతిని తగ్గించే పనికి శ్రీకారం చుట్టాయి. చర్చలు, సమావేశాలు, సభల్లోనూ ఒకరిపై ఒకరు. విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రత్యర్థులను ఎంత బాగా విమర్శిస్తే అంత ఎక్కువ లాభం జరుగుతుందని నమ్ముతున్న నాయకులు సోషల్ మీడియాపై నిమగ్నమవుతున్నారు.



● ప్రతిఫలం ఆశతో..

రాజకీయ పార్టీలు తాము ఏర్పాటు చేసుకుంటున్న సోషల్ మీడియా గ్రూపుల్లో చేరేలా యువతకు ఆఫర్లు చేస్తున్నాయి. పార్టీ కోసం కష్టపడితే భవిష్యత్తులో మంచి ప్రతిఫలం ఉంటుందని ఆశ చూపుతున్నారు. ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో వేల సంఖ్యలో యువతను సోషల్ మీడియా గ్రూపుల్లోకి చేర్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే క్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులను కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్లే లా దిశా నిర్దేశం చేస్తున్నారు. పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెబుతున్నారు. వైసీపీలో ఈ పరిస్థితి మరింత వేగంగా విస్తరిస్తోంది. ఆదోని నియోజకవర్గంలో పెద్ద సంఖ్య లో సోషల్ మీడియా ప్రతినిధులను తయారు చేసే పనిలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అనుచరులు నిమగ్నమయ్యారు.

● టీం సభ్యులకు ప్రత్యేక శిక్షణ..

ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు సోషల్ మీడియా టీం సభ్యులకు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి చెందిన ఓ యువ నాయకుడుతో శిక్షణ ఇప్పిస్తున్నారు. రెండు రోజుల క్రితం వందల మందికి శిక్షణ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వైసీపీ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలపై నిపుణులు వివరించారు. అలాగే టీడీపీ అధికారంలోకి వస్తే వైసీపీ పథకాలను ఎత్తివేస్తామని చెబుతున్నారు. అధికార పార్టీ రైతు వ్యతిరేక నిర్ణయాలు, ధరలు పెరుగుదలపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ సైతం సోషల్ మీడియా వేదికను బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు, ప్రచారాలను వ్యక్తిగతంగా కాకుండా విశ్లేషణాత్మకంగా తిప్పికొట్టేలా పార్టీ శ్రేణులకు నాయకులు సూచనలు చేస్తున్నారు.

వలంటీర్లకు తాయిలాలు

ఓటేస్తే రూ.3 వేలు... వేయిస్తే రూ.3 వేలు

కర్నూలు (న్యూసిటీ), మే 2: ఇంతకాలం ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా చెప్పుకొస్తున్న వలంటీర్లకు వైసీపీ నాయకులు తాయిలాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఎలాగైనా తమ అభ్యర్థిని గెలిపించుకోవాలనే నిర్ణయంతో వలంటీర్ల వైపు మొగ్గుచూపుతున్నారు. వలంటీర్లను ఎన్నికల విధుల్లో ఉపయోగించరాదని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన సంగతి విదితమే. రాజీనామాలు చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని.. వలంటీర్లను వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కర్నూలు అసెంబ్లీ పరిదిలో 33 వార్డులు ఉండగా మొత్తం 1200 మంది వలంటీర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 20 మంది రాజీనామా చేశారు. ఎలాగైనా వలంటీర్లను అడ్డం పెట్టుకుని తమ పార్టీకి ఓటు వేయించుకోవాలనే ఉద్దేశంతో వలంటీర్లకు తాయిళాలు ఇచ్చేందుకు



ముందుకు వస్తున్నారు. మొన్నటి వరకు టీడీపీ ప్రభుత్వం వస్తే వలంటీర్లకు తొలగిస్తాదని ప్రచారం చేసిన వైసీపీ నేతలకు టీడీపీ అధినేత వలంటీర్లకు ఇచ్చిన భరోసాతో ఒక్కసారిగా దిమ్మెతిరిగి మైండ్ బ్లాక్ అయింది. ఈ క్రమంలో మొదట్లో వైసీపీ నేతల మాటలు విని రాజీనామాలు చేసిన వలంటీర్లు ఎందుకు చేశామా అని మధనపడుతున్నారు. మిగిలి ఉన్న వలంటీర్లు రాజీనామా చేసేందుకు ముందుకు రావడం లేదు.

● పెరుగుతున్న టీజీ భరత్ గ్రాఫ్‌తో ఉక్కిరిబిక్కిరి

కర్నూలు అసెంబ్లీ పరిధిలో టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ గ్రాఫ్ రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. టీజీ భరత్‌కు ప్రతి వార్డులో జనం బ్రహ్మరథం పడుతున్నారు. ఆయనకు వస్తున్న ఆదరణను వైసీపీ నాయకులు చూడలేకపోతున్నారు. దీంతో పాటు కూటమి మేనిఫెస్టోతో వైసీపీ నేతలు డీలా పడుతున్నారు. ఎలాగైనా తమ అభ్యర్థిని గెలిపించుకోవాలనే ఉద్దేశంతో వలంటీర్లకు ఎరవేస్తున్నారు.

● బతిమిలాడడం.. లేదా భయపెట్టడం

వలంటీర్లు ఓటు వేయడానికి వైసీపీ నేతలు రూ.3 వేలు ఇస్తామని చెబుతున్నారు. దీంతో పాటు ఓటరుతో ఓటు వేయిస్తే ఆ ఓటరుకు రూ.3 వేలు ఇస్తామని తెలియజేస్తున్నారు. అందుకోసమే రాజీనామాలు చేసి ప్రచారంలోకి పాల్గొనాలని బతిమిలాడుతున్నారు. ఇప్పటికే అశోక్‌నగర్, పాతబస్తీ ప్రాంతంలో వలంటీర్లకు రూ.3 వేలు ముట్టజెప్పినట్లు సమాచారం. కొన్ని చోట్ల భయపెడుతున్నారు. నగరంలోని 51వ వార్డులో ఓ వార్డు వైసీపీ ఇన్‌చార్జి వలంటీర్లను భయభ్రాంతులకు గురిచేసినట్లు సమాచారం.

బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెక్ చేయండి

కర్నూలు(కలెక్టరేట్), మే 2: బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవెల్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని బెల్ ఇంజనీర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఈవీఎం గోడౌన్‌కు చేరుకున్న బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ వెరిఫికేషన్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి కర్నూలు పార్లమెంటు స్థానానికి 16 మంది కంటే ఎక్కువ అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండో బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కర్నూలు పార్లమెంటు స్థానాలకు అవసరమైన 1,989 బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు వచ్చాయని తెలిపారు. జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్ల పనితీరును బెల్ సంస్థకు చెందిన 12 మంది ఇంజనీర్లు పరిశీలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి, డీఎల్పీవోలు, బెల్ ఇంజనీర్లు, వైసీపీ పార్టీ ప్రతినిధి కె.పుల్లారెడ్డి, బీజేపీ ప్రతినిధి సాయిప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



ఇం'డోర్ తెరుచుకోలేదు..'

● టీడీపీ హయాంలో చేపట్టారని నిధుల నిలిపివేత
● ఆగిపోయిన ఇండోర్ స్టేడియం పనులు
● ప్రభుత్వం తీరుపై క్రీడాకారుల అసహనం



ఆదోనిలో ఐదేళ్లుగా మొండి గోడలకే పరిమితమైన ఇండోర్ స్టేడియం

ఆదోని (అగ్రికల్చర్) మే 2: ఎన్నికల ముందు ఆడుదాం-ఆంధ్ర అంటూ హడావుడి చేసిన వైసీపీ ప్రభుత్వం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన క్రీడా నిర్మాణ పనులపై వివక్ష చూపింది. ఐదేళ్లుగా ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదు. దీంతో మొండి గోడలే వెక్కిరిస్తున్నాయి. ఆదోని పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక విట్టా కిష్టప్ప నగర్‌లో టీడీపీ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం పేరుతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టింది. 2017-18లో నాటి సీఎం చంద్రబాబు నాయుడు రూ.2 కోట్లు ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంజూరు చేశారు. ఆ పనులను క్రీడా ప్రాధికారిక సంస్థ ద్వారా గృహ నిర్మాణ శాఖకు అప్పజెప్పారు. నంద్యాలకు చెందిన ఓ కాంట్రాక్టర్ ఆ పనులను టెండర్ ద్వారా దక్కించుకొని 2018లో ప్రారంభించారు. 60 శాతం పనులు పూర్తి పూర్తి చేశారు. ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారింది. సదరు కాంట్రాక్టర్‌కు గత టీడీపీ ప్రభుత్వం పనులు చేపట్టిందని బిల్లులను వైసీపీ ప్రభుత్వం నిలిపి వేసింది. ఒక్క రూపాయి కూడా ఐదేళ్లుగా విడుదల చేయకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశారు. వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులకు పెద్ద పీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడం లేదు. టీడీపీ ప్రభుత్వం నిర్మించిందన్న కక్షతో బిల్లులు చేయకపోవడంపై క్రీడాకారులు విమర్శలు గుప్పిస్తున్నారు.



గోనెగండ్ల మండలం పుట్టపాశంలో మాట్లాడుతున్న ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి



దేవనకొండ మండలం కుంకునూరులో మాట్లాడుతున్న ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్



ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె సభలో మాట్లాడుతున్న పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత



తుగ్గలి మండలం నల్లగుండ్లలో మాట్లాడుతున్నపత్తికొండ అభ్యర్థి కేఈ శ్యాంబాబు



కోడుమూరు పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో దస్తగిరి ప్రచారం



కోసిగి మండలం డి.బెళగల్ గ్రామంలో ప్రచార రథంపై నుంచి నమస్కరిస్తున్న మంత్రాలయం అభ్యర్థి



నగరంలో టీజీ భరత్‌కు తిలకం దిద్దుతున్న మహిళ



టీడీపీలో చేరిన వారితో బస్తిపాటి నాగరాజు, టీజీ భరత్

అవినీతి శిల్పాను ఇంటికి సాగనంపుదాం: బుడ్డా

మహానంది, మే 2: డబ్బు, అధికార మదంతో రెచ్చిపోతున్న స్థానికేతరుడైన, అవినీతి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మహానంది మండలంలో గురవారం బుడ్డా ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా మహానంది ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ పరిధిలోని పార్వతీపురం, ఈశ్వర్ నగర్ కాలనీలో పర్యటించారు. అనంతరం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో బుడ్డా మాట్లాడారు. మండలంలో ఏ ఒక్క అభివృద్ధి చెయ్యలేదన్నారు. సామాన్యులపై ప్రజలపై ప్రతాపం చూపడం ఆయనకే చెల్లుతుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు వైసీపీ రంగులు పూసుకొని ప్రారంభించడం విడ్డూరంగా ఉందన్నారు. తన హయాంలో చేసిన అభివృద్ధి పనులను తాను చేసినట్లు మేనిఫెస్టో తయారు చేయడం శిల్పాకే చెల్లుతుందన్నారు. మహానందిలో రాతి విగ్రహాన్ని దాత ఇస్తే తాను ఇచ్చినట్లు శిల్పా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శిల్పా అండ చూసుకొని ఆలయ ఈవో నిరంకుశత్వ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దేవస్థానంలో ఏజెన్సీ ప్రతిపాదికన విధులు నిర్వహించే సిబ్బందిని స్థానికులకు కాకుండా ఇతర జిల్లాల వారిని నియమించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడుతూ అధికార మందంతో రాష్ట్రాన్ని దివాళ తీయ్యించిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అని అన్నారు. అనంతరం మండలంలోని శ్రీనగరం, అల్లీనగరం, నందిపల్లి, బుక్కాపురం, తమ్మడపల్లి, యి.బొల్లవరం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రోడ్ షో నిర్వహించారు. బొల్లవరం గ్రామంలో గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పుట్టుపల్లి గ్రామానికి చెందిన రామచంద్రుడు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కండువా కప్పుకొన్నారు. మాజీ ఎంపీపీ నాగభూపాల్‌రెడ్డి, బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మధు, శ్రీనివాసులు, రామచంద్రుడు, చిన్న రంగస్వామి, శివ, క్రాంతికుమార్, జనార్దన్‌రెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, మల్లికార్జునరావు, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



బుక్కాపురంలో బుడ్డాకు గజమాలతో స్వాగతం

ఆత్మకూరు: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యపడుతోందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి శైలజమ్మ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలోని కాకులగడ్డ, తోటగేరి కాలనీల్లో మహిళలతో ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ పాలనతో రాష్ట్రం అన్నివిధాలుగా సర్వనాశనమైందని అన్నారు. సమావేశాల్లో ఆయా వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఆసర్ మసీద్ ఏరియాలో వైసీపీ నాయకులు కవ్వాబాషా ఆధ్వర్యంలో సుమారు 30కుటుంబాలు బుడ్డా శైలజమ్మ సమక్షంలో టీడీపీలోకి చేరాయి.

వెలుగోడు: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలోని అయ్యపు రెడ్డి నగర్‌లో గురువారం మాజీ సర్పంచ్ కలాం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బోయరేవుల గ్రామంలో రాజు, కొండా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ ఎల్లా కృష్ణుడు అమీర్, పెద్దస్వామన్న, హిదాయత్‌ఖలీల్, రసూల్, జాకీర్, ఎల్లస్వామి పాల్గొన్నారు.



బుడ్డా శైలజమ్మ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



బోయరేవులలో బుడ్డాకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఏరాసు ప్రతాపరెడ్డి

వలంటీర్లకు ఎమ్మెల్యే శిల్పా ప్రలోభాలు?

● ఈసీ నిబంధనలకు విరుద్ధంగా సమావేశం

నంద్యాల రూరల్, మే 2: నంద్యాల జిల్లా కేంద్రంలో సాక్షాత్తు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పలువురు వలంటీర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫరూక్ నంద్యాలను అభివృద్ధి చేయలేదని ఓటర్లకు చెప్పాలని వలంటీర్లతో అన్నారు. ప్రతి వలంటీరు తన పరిధిలోని 50 ఇళ్లకు వెళ్లి వైసీపీకి ఓటేసేలా ప్రయత్నించాలని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వస్తే ప్రతి వలంటీర్‌కు ఇళ్ల స్థలంతో పాటు ఇళ్లు కట్టించి ఇస్తామని ప్రలోభ పెట్టారు. ఇటీవల ఓ ప్రముఖ హోటల్‌లో ఎమ్మెల్యే సతీమణి వలంటీర్లతో నిర్వహించిన సమావేశ ఘటన మరువకముందే ఎమ్మెల్యే కూడా సమావేశం నిర్వహించారు. ఈసీ నిబంధనలను వైసీపీ నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బ్యాంకు లావాదేవీలపై నివేదికలు ఇవ్వండి: కలెక్టర్



బ్యాంకు అధికారులతో సమావేశమైన కలెక్టర్

నంద్యాల (కల్చరల్), మే 2: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్యాంక్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రోజు నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు అన్ని బ్యాంకుల రీజనల్ మేనేజర్లను సూచించారు. గురువారం ఆయన చాంబర్‌లో బ్యాంకు అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలపై నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత డేటాను ప్రతి రోజు లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ద్వారా నివేదికలు అందజేయాలని రీజనల్ బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన తన చాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, సీజర్‌మేనేజ్‌మెంట్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ స్క్రూటినీ పరిశీలన ముగిసిన అనంతరం పోటీలో వున్న అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలు ఇచ్చామని అన్నారు. నంద్యాల పార్లమెంట్‌లో 31 మంది అభ్యర్థులు, జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో 16 మంది కన్న ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ అత్యవసర సర్వీసులకు చెందిన 17వేల మంది సిబ్బంది నుంచి ఫారం 12డి దరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని, శుక్రవారం నుంచి కమిషన్ ఆఫ్ ఈవీఎంస్ పూర్తిచేసి సంబంధిత నియోజకవర్గాలకు చేరవేస్తామని కలెక్టర్ వివరించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

జూపాడుబంగ్లా, మే 2: మండలంలోని తర్తూరు లక్ష్మీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తాత్కాలిక హుండీ ద్వారా రూ. 4,42,901, రెగ్యులర్‌హుండీ రూ. 7,22,308, టిక్కెటు దర్శనం రూ.3, 45, 000 వచ్చినట్లు ఆలయ అధికారి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆలయాల ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించినట్లు తెలిపారు. గతేడాది కంటే కొంత ఆదాయం తగ్గిందని చెప్పారు.

టీడీపీతోనే యువతకు భవిష్యత్తు: మాండ్ర

నందికొట్కూరు రూరల్, మే 2: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి, యువతకు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో మాండ్ర సమక్షంలో మిడుతూరు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు శ్రీకాంతరెడ్డి, టీడీపీ అభ్యర్థి జయసూర్య ఆధ్వర్యంలో మిడుతూరు మండలంలోని బైరాపురం గ్రామ వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రాజేశ్వర రెడ్డి, శ్రీను, లక్ష్మన్న, జయరాముడు, అలీబాషా తదితరులు ఉన్నారు. కార్యక్ర మంలో మాండ్ర సురేంద్రనాథ రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో నందికొట్కూరులోని 21 వవార్డుకు చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో చిన్ననాగన్న, శ్రీకాంత్, రాముశివ, గంగ, నాగమద్దిలేటి, సుధాకర్ ఉన్నారు. జూపాడుబంగ్లా మండలం తాటిపాడు గ్రామ వైసీపీ నాయకులు టీడీపీ నాయకులు గోరె సాహెబ్, ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ అభ్యర్థి జయసూర్య సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో మహబూబ్ బాషా, ఇద్రూబాషా, కాశీం సాహెబ్ ఉన్నారు.

● నందిరొట్కూరు నియోజకవర్గంలోని ఆరు ఎత్తిపోతల పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. నందికొట్కూరు మండలంలోని బొళ్ళవరం, దామగట్ల గ్రామాల్లో జయసూర్యతో పాటు మాండ్ర లింగారెడ్డి రోడ్ షో నిర్వహించారు. జయసూర్య మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎత్తి పోతల పథకాలన్నింటినీ పూర్తిస్థాయిలో పనిచేయించి ప్రతి ఎకరాకు నీరందించే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాతా రమేష్‌రెడ్డి, బాబురెడ్డి, సురేంద్రనాథరెడ్డి, ప్రసాదరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జలకనూరులో రోడ్ షోలో పాల్గొన్న మాండ్ర శివానందరెడ్డి



ప్రాతకోటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య



కొత్తపల్లి మండలంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మాండ్ర

కొత్తపల్లి: టీడీపీ హయాంలో మంజూరైన ప్రాజెక్టులను కూడా పూర్తి చేయకపోవడం వైసీపీ అసమర్థ పాలనకు నిదర్శనమని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకరవ్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని కపిలేశ్వరం, పాతమాడుగుల, ఎర్రమటం, ముసలిమడుగు, చిన్నగుమ్మడాపురం, సింగరాజుపల్లి, పెద్దగుమ్మడాపురం గ్రామాల్లో ఆ పార్టీ మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో కలిసి మాండ్ర రోడ్ షో నిర్వహించారు. ముందుగా ఆయన సప్తనదుల సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మాండ్ర మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే సమీపంలో ఉన్న శ్రీశైలం రిజర్వాయరు నుంచి కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు, తాగునీరు అందిస్తామన్నారు. గత టీడీపీ హయాంలోనే కొత్తపల్లి మండలాన్ని అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. పాతమాడుగుల, ఎర్రమటం గ్రామ శివారులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాండ్ర మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనాథరెడ్డి, చంద్రారెడ్డి, లింగన్న, పుల్లయ్యగౌడు, వెంకటస్వామి, వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటస్వామి రెడ్డి, శివారెడ్డి, మల్లయ్య, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండలంలోని జలకనూరు, రోళ్లపాడు, తలముడిపి గ్రామాల్లో టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి రోడ్ షో నిర్వహించారు. జలకనూరు గ్రామంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ గుండం రమణా రెడ్డి, గుండం నాగేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ పరిశీలకుడు శ్రీకాంత్, జాకీర్ హుసేన్, స్వామి రెడ్డి, శివరామి రెడ్డి, సర్వోత్త రెడ్డి, రవీంద్రబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

పగిడ్యాల: పడమర, తూర్పు ప్రాతకోట, ఘణపురం గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య ప్రచారం చేశారు. సర్పంచ్ శేషమ్మ, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, రమణ, నాగశేషులు తదితరులు ఉన్నారు.

FORMAT C-1

(For Candidate to publish in News Paper, TV)

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **BUDDA RAJASEKHARA REDDY,** H.No. 2-48/A, Velpanur, Velgode - 518533, Nandyal District, Andhra Pradesh

Political Party : **TELUGU DESAM PARTY (TDP)**

Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of the Constituency : **135 - Srisailam Assembly Constituency**

I, **BUDDA RAJASEKHARA REDDY,** S/o. Late B. Vengala Reddy a candidate for the abovementioned election to declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending Criminal Cases

S.L No	Name of the court	Case No. & Dated	Sections of the concerned and brief description of offence(s)
1.	NIL	FIR No. 86/2024, ATMAKUR PS	THREATENING Sec. 504, 506 & 155(3) Of IPC
2.	NIL	FIR No. 64/2022, VELGODE P.S	PARTICIPATING IN DHARNA PROGRAME Sec. 143, 341 r/w 149 of IPC
3.	NIL	FIR No. 111/2022, VELGODE P.S	ASSAULT AND THREATENING Sec. 324, 506 r/w 34 of IPC
4.	NIL	FIR No. 133/2023, NANDYAL 3TOWN P.S	PARTICIPATING IN DHARNA PROGRAME ON THE EVE OF ARREST OF SRI CHANDRABABU NAIDU Sec. 151 of Cr.P.C

Sd/- **BUDDA RAJASEKHARA REDDY,** MLA Contesting Candidate
135 - Srisailam Assembly Constituency

జూనియర్ కళాశాల మంజూరు

కొత్తపల్లి, మే 2: కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ప్రభుత్వం కొత్తగా జూనియర్ కాలేజీ మంజూరు చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి బైపీసీ, ఎంపీసీ రెండు గ్రూపులను ప్రారంభించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ ఏడాది పదో తరగతి పాసైన విద్యార్థులకు ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు ఈ ఏడాది కేటాయించినట్లు తెలిపారు. అందులో భాగంగా గురువారం కొత్తపల్లిలోని విద్యార్థుల తల్లిదండ్రులను తమ ఉపాధ్యాయ బృందంతో కలిసి బైపీసీలో పది, ఎంపీసీలో 8 అడ్మిషన్లు చేసుకున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జూన్ 1వ తేదీలోపు అడ్మిషన్ చేసుకునేందుకు స్థానిక హైస్కూల్‌లో సంప్రదించాలన్నారు.

'టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి'

పాములపాడు, మే 2: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. పాములపాడులో ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు, గోవింద్, మధుకృష్ణ, మద్దిలేటి, వెంకటేశ్వరరావు, క్రిష్ణరావుపేటలో జనార్దన్, రామకృష్ణ, సన్ని, తుమ్మలూరు గ్రామంలో సత్యంరెడ్డి, ఏసేపు, ఇబ్రహీం, అలీసాహెబ్, శివరామయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియచేశారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బీజేపీ నాయకుల ప్రచారం

నంద్యాల (కల్చరల్), మే 2: నంద్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం ప్రచారం చేశారు. నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆత్మకూరు బస్టాండు, జగజ్జననీనగర్, కోటవీధి, మహానందీశ్వరస్వామి దేవస్థానం తదితర వీధుల్లో ప్రచారం చేశారు. బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5న వంగవీటి రాధాకృష్ణ రాక

పాణ్యం, మే 2: మాజీ ఎమ్మెల్యే, కాపు ఉద్యమనేత వంగవీటి రాధాకృష్ణ ఈనెల 5వ తేదీన పాణ్యానికి రానున్నట్లు బలిజ సంఘం నాయకుడు జగదీశ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎస్సార్బీసీ కమ్యూనిటీ హాల్‌లో జరిగే బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. బలిజ సంఘీయులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పగిడ్యాల, మే 2: మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పోలీస్ ప్రత్యేక అధికారి హిమాన్స్ శంకర్ త్రివేది గురువారం తనిఖీ చేశారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ విజయభాస్కర్, ఎస్ఐలు ఉన్నారు.

పింఛన్‌దారుల అవస్థలు

ఆత్మకూరు, మే 2: ఆత్మకూరు ప్రాంతంలోని సామాజిక పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు మే నెలకు సంబంధించిన పింఛన్ సొమ్మును తీసుకునేందుకు గురువారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత నెలలో సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల సొమ్మును పంపిణీ చేయగా మే నెలలో అందుకు భిన్నంగా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. దీంతో బ్యాంకుల్లో డబ్బు డ్రా చేసుకునేందుకు వితంతువులు, వృద్ధులు బ్యాంకుల వద్ద బారులుతీరాల్సి వచ్చింది. అసలు బ్యాంకులో ఎలా డబ్బు డ్రా చేసుకోవాలో తెలియక చాలా మంది ఇబ్బందులకు గురయ్యారు. సచివాలయ ఉద్యోగులతో నేరుగా పింఛన్లు పంపిణీ చేయిస్తే ఈ పరిస్థితి ఉండేది కాదని లబ్ధిదారులు వాపోయారు.

'ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి'



మల్యాల హంద్రీ నీవా ప్రాజెక్టును పరిశీలిస్తున్న నాయకులు

నందికొట్కూరు రూరల్, మే 2: రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని అల్వాల సత్యనారాయణ కళ్యాణ మండపంలో ప్రాంతీయ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నీటి ప్రాజెక్టులను క్షేత్ర స్థాయిలో పరిశీలించామని అన్నారు. మల్యాల వద్ద ఉన్న హంద్రీ నీవా ప్రాజెక్టును కూడా పరిశీలించామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు రాయలసీమ ప్రాంత సమస్యను పట్టించుకొని న్యాయం చేయాలని కోరారు. ప్రతి ఎకరాకు సాగు నీరు ఎవరు ఇస్తారో వాళ్లకే ఓటు వేయాలని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి గుణపాఠం తప్పదు: ఫరూక్

నంద్యాల (నూనెపల్లె), మే 2: వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం తప్పదని నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నంద్యాలలోని 1,2,3,5 వార్డులలో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ కరపత్రాలను పంచారు. వార్డులలోని సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫరూక్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, ఏ వార్డుకు వెళ్లినా ప్రజలు సమస్యలు విన్నవించుకుంటున్నారని చెప్పారు. ప్రజల్లో టీడీపీకి మంచి ఆదరణ వస్తోందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక

నందికొట్కూరు, మే 2: నందికొట్కూరు బైరెడ్డి నగర్‌కు చెందిన వైసీపీ నాయకులు గురువారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి బైరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, తిరుమలేష్, మధు, రవి, వెంకటరమణ, కామరాజు, నాగరాజు, రమణ, యవకులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ




తమ్మరాజుపల్లె వద్ద వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ

పాణ్యం/నంద్యాల(క్రైం), మే 2: పోలీసు చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశించారు. చెక్‌పోస్టుల తనిఖీలలో భాగంగా గురువారం ఆయన పాణ్యం మండలం తమ్మరాజుపల్లె చెక్ పోస్టును తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలను నిర్వహించారు. షిఫ్టులవారిగా విధులు నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. పాణ్యం సీఐ నల్లప్ప, కేంద్రసాయుధ బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారంలో గగ్గటూరు వీఆర్ఏ

పాణ్యం, మే 2: మండలంలోని గగ్గటూరులో నిర్వహించిన వైసీపీ ప్రచారంలో గగ్గటూరు సచివాలయ వీఆర్ఏ రామాంజనేయులు పాల్గొన్నారు. వైసీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి గురువారం నిర్వహించిన వైసీపీ ప్రచార రథంపైకి ఎక్కి మాట్లాడారు. ఎన్నికల్లో కాటసానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి ఏకంగా ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగి పాల్గొనడంపై ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.



వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వీఆర్ఏ రామాంజనేయులు

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

సాగునీరు అందించడంలో ఎంపీ విఫలం: శబరి



మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

ఉయ్యాలవాడ, మే 2: తన సొంత మండల రైతులకు, ప్రజలకు తాగు, సాగునీరు అందించడంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విఫలం అయ్యారని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఆరోపించారు. గురువారం ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియతో కలిసి మండలంలోని అల్లూరు, మాయలూరు, రూపనగుడి, ఉయ్యాలవాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ఎంపీ సొంత మండలంలోని కుందూ నదికి నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోలేకపోయారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన గ్రామంలో కనీసం ఆ మహనీయుడు విగ్రహం ఏర్పాటు చేయక పోవటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన విగ్ర హం ఏర్పాటుకు స్థలం లేక కోవెలకుంట్లలోని ఓ ఫంక్షన్ హాలులో ఉంచటం సిగ్గు చేటని విమర్శించారు.

● ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆళ్లగడ్డకు మూడు పరిశ్రమలు తీసుకవచ్చి ఐదు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని భూమా అఖిలప్రియ అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ మాయలూరు గ్రామానికి రైల్వేస్టేషన్ తీసుకవస్తానని హామీ ఇచ్చారు. నా యకులు బోరెడ్డి శేఖర్‌రెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి, బోరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మహిళలను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం

డోన్(రూరల్), మే 2: వైసీపీ ప్రభుత్వం మహిళలను దగా చేసిందని జనసేన నియోజకవర్గ నాయకుడు ఆలా మోహన్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని జగన్మోహన్‌రెడ్డి మహిళలకు హామీ ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని అన్నారు. అలాగే డోన్ పట్టణంలో మట్కా, గంజాయి, మద్యం వ్యాపారం విచ్చలవిడిగా నడుస్తున్నా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వాటి నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. న్యాయవాది బాలరాజు, రాంబాబు పాల్గొన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం: కాంగ్రెస్

డోన్(రూరల్), మే 1: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని యాపదిన్నె, ఓబులాపురం గ్రామంలో ఇండియా కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'మద్యం దుకాణాల్లో అక్రమార్కులపై చర్యలు'

నంద్యాల, మే 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి మద్యం దుకాణాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నట్లు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి కె.మణికంఠ గురువారం చెప్పారు. జిల్లాలో అక్రమ మద్యం సరఫరా, నిల్వలు, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయని చెప్పారు. ఆయన ఆళ్లగడ్డ పట్టణంలో మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో అక్రమాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో ఆరుగురు సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పారు. అక్రమం గా మద్యం అమ్ముతున్న నలుగురిపై కేసు నమోదు చేసి 19.98 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం అక్రమాలపై కంట్రోలు రూమ్‌కు 7093781454, 9440742440 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల రూరల్, మే 2: మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామ సమీపంలో నంద్యాల రహదారిలో మోటార్‌సైకిల్ అదుపుతప్పి ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. బెంగ శూరుకు చెందిన అశోక్(39) కుటుంబ సభ్యులతో కలిసి సంజామల మండలం పేరు సోముల గ్రామంలో బేకరి నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గురువారం రాత్రి తిమ్మనాయినిపేట నుండి మోటార్‌సైకిల్‌పై పేరుసోములకు వెళ్తుండగా బైక్ అదుపు తప్పి ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందారు. కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకుల దాడి

అవుకు, మే 2: అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తుడుము కంబగిరిపై అదే గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు ఎద్దుగాళ్ల పెద్ద కంబగిరితోపాటు ఆయన కుమారులు మాజీ వలంటీర్ కల్యాణ్‌రాం, కాంతులు గురువారం దాడి చేశారు. బాధితుడు కంబగిరి తెలిపిన వివరాల మేరకు.. రెండు రోజుల క్రితం తప్పెట కొట్టే విషయంలో కంబగిరికి, ఎద్దుగాళ్ల పెద్ద కంబగిరికి ఘర్షణ జరిగిందన్నారు. ఉదయం కంబగిరి రామాపురంలో కాలకృత్యాలు తీర్చుకొని ఇంటికి వస్తుండగా పెద్ద కంబగిరి ఇద్దరు కుమారులు కట్టెలతో దాడి చేయడంతో టీడీపీ కార్యకర్తకు తీవ్ర గాయాలయ్యాయి. అవుకు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు చికి త్స చేశారన్నారు. బాధితుడు కంబగిరి అవుకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కిరణ్‌బాబు దాడి ఘటనపై దర్యాప్తు జరిపి ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'టీడీపీతోనే సంక్షేమం'

దొర్నిపాడు, మే 2: టీడీపీనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని మండల మాజీ అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని దొర్నిపాడు గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. కూటమి మేనిఫెస్టో గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యం, సిద్ధి నారాయణ, సుబ్బరాయుడు, శ్రీనివాసరావు, బాల ఉసేని, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

'టీడీపీని గెలిపించాలి'

రుద్రవరం, మే 2: ఆళ్లగడ్డలో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని అలమూరు, పేరూరు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నారాయణ, సత్యనారాయణ, రామ్‌నాథరెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అసమర్థ ఎమ్మెల్యే కాటసాని: బీసీ



బీసీకి మద్దతు ప్రకటిస్తున్న శివవరం బాలిరెడ్డి తదితరులు

సంజామల, మే 2: అక్కంపల్లె ఎత్తిపోతల పథకాన్ని నీరుగార్చిన అసమర్థ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని టీడీపీ బనగానపల్లె అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. గురువారం సంజామల మండలంలోని అక్కంపల్లె, నొస్సం గ్రామాల్లో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. బీసీకి స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో బీసీ ప్రసంగిస్తూ అక్కంపల్లెలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో చేసిందేమీ లేదన్నారు. మద్యం నిషేధం, జాబ్ క్యాలెండర్ హామీలను జగన్ అటకెక్కించారని విమర్శించారు. అక్కంపల్లెతో పాటు బనగానపల్లె నియోజకవర్గంలోని దద్దనాల ఎత్తిపోతల పథకం, సంగపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేసి రైతులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. కమీషన్ల కోసం పైపులు వేసిన కాటసాని నీటిని మాత్రం వదలలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, బీసీ, కాలనీల్లో సీసీ రోడ్లను పూర్తి చేస్తామని చెప్పారు. రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గాథంశెట్టి రమణయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మి, పార్థసారథి, రాఘవ, ముక్కమల్ల చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగు శ్రీనివాసులు, బండి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

బనగానపల్లె: మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన వైసీపీ కీలక నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. బీసీ ఇందిరమ్మ సమక్షంలో బీరవోలు గ్రామానికి చెందిన మల్లు రామసుబ్బారెడ్డి, బెలుం మోహన్‌రెడ్డి, రమేష్ రెడ్డి, మద్దిలేటిరెడ్డిలతోపాటు మొత్తం 45 కుటుంబాలు గురువారం టీడీపీలో చేరారు. అలాగే సంజామల మండలం కానాలకు చెందిన సిద్ది దస్తగిరిరెడ్డి, హుసేన్ రెడ్డి, మద్దూరు వీరశేఖర్‌రెడ్డి, సాగర్‌బాబు, పెద్దరాయుడు, గణమద్దిలేటి, ఈశ్వరయ్య తదితర 60 కుటుంబాలు బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన చంద్ర మద్దిలేటి, కతే బాషా, వెంగన్న గారి చిన్నోడుతోపాటు మొత్తం పది కుటుంబాలు టీడీపీ చేరారు. అలాగే మండలంలోని జంబులదిన్నె గ్రామానికి చెందిన నాగ మద్దిలేటి, చంద్రకుమార్, శ్రీకాంత్, చంద్రుడుతో పాటు మొత్తం 10 కుటుంబాలు టీడీపీలో చేరారు. అలాగే సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు హాజీవలి, హుసేన్‌వలిలు టీడీపీలో చేరారు.

టీడీపీకి బిజ్జం వర్గీయుల మద్దతు

పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథిరెడ్డి వర్గీయులు టీడీపీకి గురువారం మద్దతు ప్రకటించారు. అవుకు మండలం శివవరం గ్రామ వైసీపీ నాయకులు బాలిరెడ్డి, చెన్నంపల్లె వైసీపీ నాయకులు వెంకట శివారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి బీసీకి మద్దతు తెలిపారు. బీసీ జనార్దన్‌రెడ్డితోపాటు కునుకుంట్లకు చెందిన టీడీపీనాయకులు గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్ రెడి, వంగళ పరమేశ్వర రెడ్డి కాట్రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి మారం భాస్కరరెడ్డిలు వారితో ప్రత్యేక చర్చలు జరిపారు. చర్చలు సఫలం కావడంతో వారు టీడీపీకి మద్దతు ప్రకటించాలని నిర్ణయించుకున్నారు.

టీడీపీ విజయం కోసం కృషి చేయాలి

కోవెలకుంట్ల: తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం కోవెలకుంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

మహిళల పక్షపాతి చంద్రబాబు : బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని బనగానపల్లె టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ అన్నారు. టీడీపీ బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ మండలంలోని టంగుటూరు, అప్పలాపురం, కైప గ్రామాల్లో ప్రజాగళం పేరిట గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా టంగుటూరు గ్రామానికి చేరుకున్న బీసీ ఇందిరమ్మకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు, పొదుపు గ్రూపులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సైతం ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేందుకు పునాదులు వేశాడన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, ప్రవీణ్‌కు మార్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, అక్బర్‌బాషా, సత్యశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు

కొలిమిగుండ్ల రూరల్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు తీసుకవస్తామని టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి అన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని ఉమ్మాయిపల్లె, ఉమ్మాయిపల్లెతండా గ్రామాల్లో ఆమె ప్రచారం చేశారు. కార్యక్రమంలో మూలే రామేశ్వరరెడ్డి, నంద్యాల రామేశ్వ రరెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి, జి.హుస్సేన్‌రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.







బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరమ్మల సమక్షంలో టీడీపీలో చేరిన కానాల, బీరవోలు గ్రామాల వైసీపీ నాయకులు, బీసీ క్షీరారెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళా కార్యకర్తలు

జగన్‌ను కుర్చీ ఖాళీ చేయిస్తారు: కోట్ల సుజాతమ్మ

డోన్, మే 2: ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌ను ప్రజలు కుర్చీ నుంచి ఖాళీ చేయిస్తారని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం మండలంలోని ఉడుములపాడు, పట్టణంలోని తారక రామనగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్, ఆర్థిక మంత్రి బుగ్గన కలిసి రూ.లక్షల కోట్లు తెచ్చిన అప్పులను ఏం చేసింది శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచడం వైసీపీ పాలన అసమర్థతకు నిదర్శనమన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, వైసీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, ఉడుములపాడు సర్పంచ్ అనూరాధ, టీడీపీ నాయకులు పాల్‌రాజు, పుల్లయ్యగౌడు, రంగయ్యగౌడు, ఖాజా, వెంకటస్వామి, జయరాముడు, లారీల బాషా పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోం

ప్యాపిలి: టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోమని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అన్నారు. గురువారం మండ లంలోని బూరుగుల, సీతమ్మతండా గ్రామంలో వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు బెదిరింపులకు గురిచేస్తే అధైర్య పడవద్దని.. అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కేఈ, కోట్ల కుటుంబాలు రాజకీయంగా, అభివృద్ధి పరంగా పోటీ పడ్డాయే కానీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయలేదన్నారు. అయితే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి మారెండు కుటుంబాల కలయికతో ముఠా రాజకీయలు నియోజకవర్గంలో మొదలవుతాయని విమర్శలు చేయడం సరైందికాదన్నారు. టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వినర్ వై నాగేశ్వరరావుయాదవ్, యువనాయకులు కేఈ రుద్రఫణి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఉడుములపాడులో ఎన్నకల ప్రచారం చేస్తున్న కోట్ల సుజాతమ్మ



బేతంచెర్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల రాఘవేంద్రరెడ్డి

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

బేతంచెర్ల: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు టీడీపీతోనే న్యాయం జరుగుతుందని టీడీపీ యువ నాయకుడు కోట్ల రాఘవేంద్రరెడ్డి, యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మలు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని బోయపేట, చాకలిపేట కాలనీలో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో కోట్ల రాఘవేం ద్రరెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండల అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య అధ్యక్షతన రంగాపురంలో కోట్ల చిత్రమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. టీడీపీ నాయకులు షేక్షావలి చౌదరి ,సుధాకర్, నారాయణ స్వామి, వార్డు కౌన్సిలర్ నంద్యాల మధు, శేఖర్, మద్దిలేటి, నల్లారెడ్డి పాల్గొన్నారు.

అప్పుల్లో ముంచిన పాపం బుగ్గనదే

మాజీ మంత్రి కేఈ ప్రభాకర్



మాట్లాడుతున్న కేఈ ప్రభాకర్

డోన్, మే 2: రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన పాపం బుగ్గనదేనని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డితో కలిసి కేఈ ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డోన్ నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని గెలిపిం చుకోవడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంలో ఆర్థిక మంత్రి బుగ్గన పాత్ర కూడా ఉందన్నారు. టీడీపీ హయాంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన యనమల రామకృష్ణుడు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఎక్కువగా అప్పులు చేయలేదన్నారు. ఆర్థిక మంత్రిగా ఉన్న బుగ్గన రాష్ట్రా న్ని అప్పుల్లో ముంచిన పాపం ఆయనకే దక్కుతుందన్నారు. డోన్ నియోజ కవర్గంలో కోట్ల, కేఈ కుటుంబాలే అభివృద్ధి చేశాయని, మంత్రి బుగ్గన ఏమి అభివృద్ధి చేశాడో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మంత్రి బుగ్గన ఇంటి చుట్టూ రోడ్లు వేసుకుంటే అభివృద్ధి కాదని, ప్రజలను కలుసుకోకుండా ఇంటికి గేటు వేసుకునే మంత్రిని నిన్నే చూస్తున్నామన్నారు. డోన్ నియోజకవర్గంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలకు బెదిరింపులు చేస్తూ వైసీపీ పార్టీ కండువా కప్పుకోవాలని మంత్రి బుగ్గన ఒత్తిడి తెస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణిరాజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు, శేషిరెడ్డి, పరమేష్, శ్రీరాములు, బాలుడు, వెంకటాపురం పెద్దయ్య, కొచ్చెర్వు అశోక్ పాల్గొన్నారు.

వలంటీర్లపై ఒత్తిడి

» రాజీనామా చేయాలని వైసీపీ హుకుం

» మంత్రి బంధువు నివాసంలో రహస్య సమావేశం

డోన్, మే 2: డోన్ మున్సిపాలిటీలోని వలంటీర్ల ఉద్యోగాలకు అధికార వైసీపీ ఎసరు పెట్టింది. రాజీనామా చేసి బుగ్గనకు మద్దతుగా ప్రచారం చేయాలని హుకుం జారీ చేసింది. దీంతో వలంటీర్లకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. గురువారం పట్టణంలోని మంత్రి బంధువు, వైసీపీ కీలక ప్రజాప్రతినిధి నివాసంలో మున్సిపాలిటీలోని వలంటీర్లతో రహస్య సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి 200 మంది వలంటీర్లు హాజరైనట్లు తెలిసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ వైసీపీ ప్రజాప్రతినిధి వలంటీర్లతో సమావేశం నిర్వహించడం చర్చనీయాంశమైంది. అంతేగాక మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి వెళ్లి బుగ్గనకు మద్దతుగా ప్రచారం చేయాలని వైసీపీ ప్రజాప్రతినిధి హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఇంటింటికి తిరిగి బుగ్గన చేసిన అభివృద్ధి గురించి ప్రతిరోజూ వివరించాలన్నారు. రాజీనామా చేసేందుకు వలంటీర్లు ముందుకు రాకపోవడం వల్లే రహస్య సమావేశం నిర్వహించి ఒత్తిడి తెచ్చినట్లు పట్టణంలో చర్చ సాగుతోంది.

బెలుం గుహలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్

కొలిమిగుండ్ల రూరల్, మే 2: మండలంలోని బెలుం గుహలను జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పంకజ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గుహల సిబ్బంది ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికారు. అనంతరం గుహల్లోని ముఖ్య ప్రదేశాలైన పాతాళగంగ, ఊడలమర్రి, కోటిలింగాలు తదితర ప్రదేశాలను సందర్శించారు. ఆయన వెంట సీఐ గోపినాథ్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

మహిళకు చేయూత

బేతంచెర్ల, మే 2: పట్టణానికి చెందిన చిన్న లావణ్య అనే మహిళకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు చేయూతనందించారు. చిన్న లావణ్య కుటుంబ జీవనోపాధి కోసం నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ జిల్లా అధ్యక్షుడు బనవాసి నాగ మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు మట్టా రాజేష్‌ల ఆర్థిక సాయంతో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రైండర్‌ను గురువారం అందజేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందగడ్డల జనార్దన్, కార్యదర్శి మారం విష్ణుమోహన్, కోశాధికారి అనుముల సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

తండ్రి నేత్రాలు దానం

బేతంచెర్ల, మే 2: పట్టణానికి చెందిన వాసవి సప్లయర్స్ సుబ్రహ్మణ్యం (79) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుమా రులు సుబ్బరామప్రసాద్, మద్దిలేటిలు తన తండ్రి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి లైఫ్ సమితి వారికి సమాచారం అందించగా.. వారు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి టెక్నీషియన్ గంగాధర్ చేత నేత్రాలను సేకరించారు. లైఫ్ యూనిట్ సభ్యులు అక్బర్ హుశేన్, పవన్ కుమార్, రంగారెడ్డి పాల్గొన్నారు.

అహోబిలంలో హుండీ ఆదాయం లెక్కింపు

ఆళ్లగడ్డ, మే 2: అహోబిలం నవనరసింహ క్షేత్రాలైన మాలోల, వరాహ, కారంజ, బార్గవ, యోగానంద, చత్రవట, పావన క్షేత్రాలలోని హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు అహోబిలం మఠం అధికారులు చెప్పారు. ఈక్షేత్రాలలోని హుండీలలో నగదు రూపంలో రూ. 27,09,209 వచ్చిందని చెప్పారు..బంగారం 12 గ్రాముల 90 మిల్లీ గ్రాములు, వెండి ఒక కిలో 911 గ్రాముల 15 మిల్లీ గ్రాములు భక్తులు సమర్పించారని తెలిపారు.

రాధాకృష్ణ మృతి బాధాకరం

బనగానపల్లె, మే 2: బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన యజ్జం రాధాకృష్ణ (60) అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. రాధాకృష్ణ బ్రెయిన్ స్ట్రోక్‌తో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి కొండపేటకు వెళ్లి రాధాకృష్ణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

టీడీపీతోనే మహిళా సాధికారత: అఖిలప్రియ



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భూమా విఖ్యాత్ రెడ్డి



చాగలమర్రిలో అఖిలప్రియ సమక్షంలో చేరిన వైసీపీ నాయకులు

చాగలమర్రి, మే 2: టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం చాగలమర్రి అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో అక్కా, చెల్లమ్మల ఆత్మీయ సమ్మేళనం టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్సర్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం టీడీపీ ఎనలేని కృషి చేస్తోందని అన్నారు. టీడీపీ, బీజేపీ పొత్తును తప్పుగా చూపుతున్న వైసీపీ ప్రచా రాన్ని నమ్మొద్దని ముస్లింలకు సూచించారు. టీడీపీ హ యాంలోనే ముస్లింలకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు నాగరాజు, నరసింహులు, ఉసేన్‌వలి, మౌలాలి, అనీఫ్, మాబులాల్, గఫార్, రఫిద్దిన్, శ్యాబా, అజీమ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక: చాగలమర్రి గ్రామంలోని గాంధీ సెంటర్ సమీపంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో వైసీపీ వర్గీయులు ప్రదీప్, నాగరాజు, వెంకటసుబ్బమ్మ, మహేంద్ర, విజయతో పాటు 20 కుటుంబాలు గురువారం టీడీపీలో చేరాయి. అఖిలప్రియ మాట్లాడుతూ టీడీపీ గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. టీడీపీ నాయకులు అబ్దుల్లా, ఖాదర్, కేఆర్‌కే రవి, ప్రసాద్, రమేష్, శ్యాబుల్, బషీర్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

అరాచక పాలనకు అంతం తప్పదు

రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు అంతం తప్పదని యువనాయకుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి, జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. గురువారం రాత్రి నగల్లపాడు, మూడురాళ్లపల్లె, కేపీ తాండ, కొత్తపల్లె, డి.వనిపెంట గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జనసేన నాయకులు ప్రసాద్‌రెడ్డి, సుబ్బయ్య, మాబాషా, టీడీపీ నాయకులు రామనరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి

● చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకుడు భార్గవ్‌రామ్ నాయుడు అన్నారు. గురువారం చాగలమర్రి మండలం నేలంపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు షేక్ ఉసేన్‌వలి, బడేసాహెబ్, మహబూబ్‌బాషా, ఉసేన్‌వలి, చంటెన్నతో పాటు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ నాయకులు పృథ్వీరాజ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు భూమా విఖ్యా త్‌రెడ్డి కోరారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పి.చిం తకుంట గ్రామానికి చెందిన ఎస్సీ వర్గీయులు గురువారం పట్టణంలోని భూమా స్వగృహంలో విఖ్యాత్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వైసీపీని వీడి చేరిన వారిలో లక్కు అభి లాష్, లక్కు కార్తీక్‌తో పాటు 50 కుటుంబాలు ఉన్నాయి.

'పాస్ పుస్తకంపై జగన్ ఫొటో ఎందుకు?'

రుద్రవరం: మన భూమి పట్టాదారు పాస్‌పుస్తకంపై సీఎం జగన్ ఫొటో ఎందుకని టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ప్రశ్నించారు. రుద్రవరంలోని వాసవీ కల్యాణ మండపంలో గురువారం మహిళల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ భూములను తాకట్టు పెట్టడానికే పాస్ పుస్తకంపై జగన్ ఫొటోను ముద్రించారని అన్నారు. కార్యక్రమంలో ఎల్‌వీ రంగనాయకులు, పోలా గురుమూర్తి, రాజారావు, బాలరాజు, కృష్ణమూర్తి, మనోహర్‌రెడ్డి, మధుసూదనరెడ్డి, మహేశ్‌రెడ్డి, చంద్రశేఖర్, సత్యంరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక: మండలంలోని తుమ్మలకొట్టాల గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డితో పాటు పది కుటుంబాల టీడీపీలో చేరాయి. ఆళ్లగడ్డలోని అఖిలప్రియ నివాసంలో కండువా కప్పి భార్గవ్‌రామ్ నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు.